# పాఠము-15

ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ప్రస్తావించెను:

أَيُشْرِكُونَ مَا لَا يَخْلُقُ شَيْئًا وَهُمْ يُخْلَقُونَ ﴿١٩١﴾
وَلَا يَسْتَطِيعُونَ لَهُمْ نَصْرًا وَلَا أَنفُسَهُمْ يَنصُرُونَ ﴿١٩٢﴾

"ఏమిటి వీరు, వేటినీ సృష్టించలేని వారిని, అల్లాహ్‌చే సృష్టింపబడిన వారిని, ఎవ్వరికీ సహాయం చేయలేని వారిని, స్వయంగా తమకు కూడా సహాయం చేసుకోలేని వారిని అల్లాహ్‌కు భాగస్వాములుగా చేస్తున్నారా?" ***(7:191-192)***

وَالَّذِينَ تَدْعُونَ مِن دُونِهِ مَا يَمْلِكُونَ مِن قِطْمِيرٍ ﴿١٣﴾
إِن تَدْعُوهُمْ لَا يَسْمَعُوا دُعَاءَكُمْ وَلَوْ سَمِعُوا مَا اسْتَجَابُوا لَكُمْ
وَيَوْمَ الْقِيَامَةِ يَكْفُرُونَ بِشِرْكِكُمْ وَلَا يُنَبِّئُكَ مِثْلُ خَبِيرٍ ﴿١٤﴾

"అల్లాహ్‌ని విడిచి వేటినైతే మీరు వేడుకుంటున్నారో వారు కనీసం ఖర్జూరపు గింజపై ఉన్న పొరకు కూడా యజమానులు కారు. మీరు వారిని వేడుకున్నా, వారు మీ మొరలను ఆలకించలేరు. ఒకవేళ విన్నా ఏ సమాధానమూ మీకు ఇవ్వలేరు, వారు, మీరు అల్లాహ్‌కు కల్పించిన భాగస్వామ్యమును తిరస్కరించుదురు. సత్యము ఎరిగిన అల్లాహ్ తప్ప ఎవ్వరూ మీకు ఈ సత్యసందేశమును అందజేయలేరు." ***(35:13-14)***

హజరత్ అనస్ రజి అల్లాహు అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఉహుద్ యుద్ధంలో గాయపడ్డారు. ఆయన రెండు దంతాలు విరిగిపోయాయి. అప్పుడు ఆయన ఈ విధముగా చెప్పారు: "ఇటువంటి ప్రజలు ఏ విధముగా సాఫల్యము పొందు తారు?" అప్పుడు అల్లాహ్ ఈ వాక్యము అవతరింపజేసెను. *(బుఖారి)*

ఇబ్నె ఉమర్ (రజి అల్లాహు అన్హుమా) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఫజర్ నమాజు రెండవ రకాతు రుకూ నుంచి లేచి "సమి అల్లాహు లిమన్ హమిదా, రబ్బనా వలకల్ హమ్ద్" చదివిన తరువాత "ఓ అల్లాహ్! ఫలానా వారిని శాపగ్రస్తులుగా చేయుము" అని పలికిరి. అప్పుడు అల్లాహ్ ఈ వాక్యము "(ఓ ప్రవక్తా!) ఆ విషయంలో మీకు ఏ విధమైన అధికారమూ లేదు" అని తెలిపెను.

మరోచోట ఈ విధముగా ఉల్లేఖించబడినది:

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, సఫ్వాన్ బిన్ ఉమయ్యా, సుహైల్ బిన్ అమర్, హారిస్ బిన్ హిషామ్ శపిస్తుండగా ఈ వాక్యము అవతరింపబడెను: "(ఓ ప్రవక్తా!) ఆ విషయంలో మీకు ఏ విధమైన అధికారమూ లేదు." వేరొకచోట, అబూహురైరా (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: "ఓ ప్రవక్తా! మీ సమీప బంధువులకు ఉద్బోధించుము" అనే వాక్యము అవతరింపబడినప్పుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం లేచి నిలబడి ఈ విధముగా ప్రబోధించారు: "ఓ నా జాతి ప్రజలారా! మిమ్మల్ని మీరు రక్షించుకోండి, అల్లాహ్ సమక్షములో మీకు నేను ఏ విధమైన సహాయమూ చేయలేను. ఓ నా మేనత్త సఫియా! అల్లాహ్ వద్ద నేను మీకు ఏ సహాయమూ చేయలేను. ఓ నా ప్రియమైన కూతురు ఫాతిమా! నా వద్ద ఉన్న సంపదలో ఏమికావాలో అడిగి తీసుకో. కాని అల్లాహ్ సమక్షంలో నేను నీకు ఏ విధమైన సహాయమూ అందించలేను."

## దీనిలో 12 పాఠములు కలవు

1. వాక్యములు (7:191-192) భావము తెలుపబడెను.
2. 'ఉహద్'లో ప్రవక్త (సఅసం) గాయపడుటను తెలుపబడెను.
3. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం నమాజులో చివరి రుకూ తర్వాత దుఆ యె ఖునూత్ చదివినట్లు స్పష్టమవుతుంది. సహచరులు ఆయన వెనుక ఆమీన్అని పలుకుట కూడా తెలుస్తుంది.
4. ధిక్కరించిన వారినే శాపగ్రస్తులుగా చేయమని కోరబడినది.
5. విశ్వాసులను, ప్రవక్తను, ధిక్కారులు అతిగా కష్టాలకు గురిచేశారు.

అంతేకాకుండా విశ్వసించిన వారు, దౌర్జన్యపరులకు సమీప బంధువులైనప్పటికీ వారిని హతమార్చిరి. ప్రవక్తని "ఎవరైతే తమ ప్రవక్తను గాయ పరిచితిరో" ఆయనను గాయపరచటమే కాకుండా, హతమార్చుటకు పూనుకొనిరి. ఆయన వారి సమీప బంధువైనప్పటికీ.

6. ధిక్కారులు ఈ నీచ కార్యముల కారణంగా ప్రవక్త (సఅసం) వారిని శాపగ్రస్తులుగా చేయమని కోరినప్పుడు అల్లాహ్, "ఆ విషయంలో మీకు ఏ అధికారమూ లేదు" అనే వాక్యమును అవతరింపజేసెను.

7. అల్లాహ్ ఈ విధముగా ప్రబోధించెను: "నిశ్చయముగా అల్లాహ్ వారిని క్షమించగలడు లేదా శిక్షించగలడు." చివరికి అల్లాహ్ వారిని క్షమించెను. వారు విశ్వాసులయ్యారు.

8. అవసరాన్ని బట్టి ఖునూత్ దుఆ చదవవచ్చునని అర్థం అవుతుంది.

9. ఎవరినైతే శాపగ్రస్తులుగా చేయమని కోరబడుతుందో వారి పేరు తెలుపవచ్చును.

10. "నీ సమీప బంధువులను ఉద్బోధించుము" అనే వాక్యము అవతరింప బడినప్పుడు ప్రవక్త (సఅసం) తన సమీప బంధువులను పిలిచి వారిని నరకము నుండి తమను తాము కాపాడుకోమని ఉద్బోధించుటను తెలుపబడినది.

11. ప్రవక్త (సఅసం) ఏకదైవారాధనకు పిలుపునిచ్చినప్పుడు ఆయనను ప్రజలు పిచ్చివాడని పలికారు. ఇప్పటికీ ఏకదైవారాధనకు పిలుపు ఇచ్చినచో అటువంటి మాటలే వినవలసి ఉంటుంది.

12. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం తన బంధువులందరికీ, "నేను అల్లాహ్ సమక్షములో మీకు ఏ విధముగా కూడా సహాయ పడలేను" అని పలికినప్పుడు, తన కన్న కూతురుతో కూడా ఇదే విధముగా పలికారు. ప్రవక్తయే నిస్సహాయులు అయినప్పుడు ఇతరులు ఏం సహాయం చేయగలరు. ఈ రోజుల్లో సహాయం కొరకు ఎవరినైతే వేడుకొంటున్నారో వారు ఏం సహాయం చేయగలరు చెప్పండి!!